క్లుప్తంగా

ఎస్పీని కలిసిన వరికూటి



ఎస్పీ మలికా గర్గ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న వరికూటి అశోక్‌బాబు, నాయకులు

టంగుటూరు: జిల్లా ఎస్పీ మలికా గర్గ్‌ను ఆమె క్యాంప్ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై ఎస్పీతో చర్చించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, సింగరాయకొండ వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, నాయకులు నల్లూరి సురేంద్ర, గుండప రెడ్డి శ్రీహరిరెడ్డి, వాకా బాలకృష్ణారెడ్డి ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: సింగరాయకొండ మండలం కనమళ్ల గ్రామానికి చెందిన నెల్లూరు జయమ్మకు మంజూరైన రూ.1,10,000 సీఎం సహాయ నిధి చెక్కును వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు టంగుటూరులోని తన కార్యాలయంలో బుధవారం అందించారు. వరికూటి మాట్లాడుతూ.. జగనన్న విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముప్పా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ ఆఫీసర్‌కు ఘనంగా వీడ్కోలు



సుధాకర్‌రావు దంపతులను సన్మానిస్తున్న పొగాకు బోర్డు సిబ్బంది

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో క్షేత్ర సహాయకులుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన ఎం.సుధాకర్‌రావును బోర్డు అధికారులు, రైతులు బుధవారం సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. వేలం కేంద్రం అధికారి ఎస్.రామారావు మాట్లాడుతూ.. సుధాకర్‌రావు రైతుల పక్షపాతిగా ఉండి మెరుగైన సేవలు అందించారని, తోటి ఉద్యోగుల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. పొగాకు బోర్డు సభ్యుడు బొడ్డపాటి బ్రహ్మయ్య, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పొగాకు వినియోగంతో ఆరోగ్యానికి ముప్పు



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

కొండపి: పొగాకు వినియోగంతో ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉంటుందని పెట్లూరు పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకుడు కె.లక్ష్మీనరసింహం తెలిపారు. కొండపి పంచాయతీలోని కట్టావారిపాలెం గ్రామంలో బుధవారం అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మన ఊరి వికాసం ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ధూమపానంతో దేశంలో ఏటా వేలాది మంది మరణిస్తున్నారని, యువత ప్రాణాంతక వ్యాధుల బారినపడుతున్నారని చెప్పారు. ధూమపానం చేయబోమని యువకులతో ప్రతిజ్ఞ చేయించారు.

రైతులకు అండగా ప్రభుత్వం

- ప్రతి బేలుకు మద్దతు ధర ఇవ్వాలి
- కనిగిరి ప్రాంతంలోనే అత్యధిక నాణ్యమైన పొగాకు
- అధికారులకు, బయ్యర్లకు ఎమ్మెల్యే బుర్రా సూచన



పొగాకు వేలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: పొగాకు రైతుకు గిట్టుబాటు ధర లభించేలా అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక టుబాకో బోర్డులో బుధవారం జరిగిన పొగాకు వేలం కేంద్రాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పొగాకు రైతులకు మద్దతు ధర కల్పించేలా అధికారులకు బయ్యర్లకు సూచనలు ఇవ్వాలన్నారు. ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కనిగిరి ప్రాంతంలోనే అత్యధికంగా నాణ్యతమైన పొగాకు లభిస్తోందని తెలిపారు. రైతులు తెచ్చిన అన్ని బేళ్ల వేలం పరిధిలో మంచి రేటు కల్పించాలన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రైతుకు మద్దతు ధర కల్పించి తగు న్యాయం జరిగే విధంగా బయ్యర్లు వ్యవహరించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏపీ ఎంసీ సభ్యుడు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, టి.సుజాత, జెడ్పీటీసీ ఓకేరెడ్డి, రైతు సంఘ నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వేలానికి 579 బేళ్లు

పొగాకు వేలంకు బుధవారం ఎనిమిరెడ్డిపల్లి క్లస్టర్ నుంచి 579 బేళ్లు వేలానికి వచ్చినట్లు ఎస్‌జీఓ బి.కోటేశ్వరరావు తెలిపారు. గరిష్ట ధర కేజీకి రూ.200 పలకగా, కనిష్ట ధర రూ.165 పలికినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 12 కంపెనీలు పొగాకు వేలంలో పాల్గొన్నాయి. వేలం కేంద్ర అధికారులు పీకే వీరభద్రా తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- సంస్థ విలీనంతో కార్మికులకు ఎంతోమేలు
- నెల్లూరు జోన్ చైర్మన్ సుప్రజారెడ్డి



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సుప్రజారెడ్డి

కనిగిరి రూరల్: ప్రయాణికులకు భద్రతతో కూడిన మెరుగైన, ప్రశాంతకర రవాణా సౌకర్యాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో కనిగిరి నుంచి హైదరాబాద్‌కు 'స్టార్ లైనర్' స్లీపర్ కోచ్ సర్వీస్‌ను బుధవారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ నెల్లూరు జోన్ చైర్మన్ బి.సుప్రజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కనిగిరి నుంచి హైదరాబాద్‌కు ఎక్కువ మంది ప్రయాణం నిత్యం చేస్తుంటారని, అలాంటి వారి సౌకర్యానికి నూతన సర్వీస్‌ను ఏర్పాటు చేయడాన్ని కొనియాడారు. కనిగిరి ప్రాంత ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బి.సుప్రజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణికుల సౌకర్యార్థం అనేక కొత్త బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల 55 వేల కుటుంబాలకు లబ్ధి జరిగినట్లు తెలిపారు. కరోనా కష్ట కాలంలో సైతం ఆర్టీసీ కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఆర్టీసీ ఉద్యోగ, సిబ్బంది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా 28 కొత్త స్లీపర్ కోచ్‌లను కేటాయించగా, ప్రకాశం రీజియన్‌కు నాల్గు కాగా అందులో కనిగిరికి రెండు, ఒంగోలుకు రెండు కేటాయించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని కొత్త సర్వీసులు, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

నేటి నుంచి కనిగిరి టు తిరుపతి కొత్త సర్వీస్

ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ విన్నపం మేరకు గురువారం జూన్ 1 నుంచి కనిగిరి నుంచి తిరుపతి కొత్త సర్వీసును వేస్తున్నట్లు ఆర్టీసీ జోనల్ చైర్మన్ బి.సుప్రజారెడ్డి తెలిపారు. ఈమేరకు ఆర్‌ఎం, డీఎంలకు ఆదేశించారు. ఈ సర్వీసును కనిగిరి ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకుంటే పూర్తి స్థాయిలో కొనసాగింపు జరుగుతుందని తెలిపారు. అలాగే ఆర్టీసీ డిపోలో సాగర్ వాటర్ కుళాయి ఏర్పాటుకు, ప్లాట్ ఫారం నిర్మాణంకు ఆర్టీసీ కార్మికులు, అధికారులు ఎమ్మెల్యేకు విన్నవించారు. తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్‌కు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఎం ప్రజా రవాణ శాఖ జిల్లా అధికారి బి.సుధాకర్, డిపో మేనేజర్ బి.శివన్నారాయణ, అసిస్టెంట్ మేనేజర్లు రమణమ్మ, షాజాహాన్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ లక్ష్మీ కాంతంరెడ్డి, టి.సుజాతరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, కార్మిక సంఘ నాయకులు ఓకే రెడ్డి, శ్రీరాములరెడ్డి, మంద్రు రమేష్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమంగా పొగాకు కొంటే కఠిన చర్యలు



వేలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

టంగుటూరు: పొగాకు అక్రమ కొనుగోళ్లు, విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవని వేలం కేంద్రం మేనేజర్, సెక్రటరీ వేణుగోపాల్ హెచ్చరించారు. స్థానిక వేలం కేంద్రాన్ని మేనేజర్తోపాటు రీజియన్ రీజనల్ మేనేజర్ లక్ష్మణరావు బుధవారం సందర్శించారు. వేలం కేంద్రానికి నాణ్యమైన బేళ్లు తీసుకురావాలని రైతులకు సూచించారు. సీపీడబ్ల్యు ద్వారా చేపట్టిన వివిధ సివిల్ పనులను పరిశీలించారు.

అత్యధిక ధర రూ.202

స్థానిక పొగాకు వేలం కేంద్రానికి కమ్మవారిపాలెం, కట్టుబడిపాలెం గ్రామాల రైతులు 869 బేళ్లు తీసుకురాగా 841 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.202, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.199.93 పలికింది. వేలంలో మొత్తం 27 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

ఏరువాకను విజయవంతం చేయాలి

టంగుటూరు: ఒంగోలు నగర పరిధిలోని త్రోవగుంటలో జూన్ 4న ఏరువాక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అభివృద్ధి వేదిక కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. టంగుటూరులో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతులకు నష్టం కలిగించే చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మోజెస్, రైతులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించండి



ఎంపీ మాగుంటకు వినతి పత్రం ఇస్తున్న యన్నాబత్తిన చిన్నా

సింగరాయకొండ: మండలంలోని పాతసింగరాయకొండ పంచాయతీ అయ్యప్పనగర్ వద్ద మూతపడిన రైల్వే బ్రిడ్జి స్థానంలో అండర్ బ్రిడ్జి నిర్మించేందుకు సహకరించాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా వినతిపత్రం అందజేశారు. ఎంపీని ఒంగోలులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి కలిశారు. అండర్‌పాస్ నిర్మించినట్లయితే నరసింహస్వామి ఆలయానికి వెళ్లే భక్తులు, అయ్యప్ప నగర్, మల్లికార్జుననగర్, బాలిరెడ్డినగర్, పోతుల చెంచయ్య నగర్, గవదగట్లవారిపాలెం వాసులకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు గూడూరి బాబి, చిమట తాతయ్య, దాసరి శేషయ్య ఉన్నారు.

పౌర హక్కులపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ ధీరేంద్రకుమార్

సింగరాయకొండ: పౌరహక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని బింగినపల్లి ఎస్టీ కాలనీలో బుధవారం పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి కె.ధీరేంద్రకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో క్లినికల్ పరీక్షల సంఖ్య పెరిగిందని వైద్యులు కూడా అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్, స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని, నూతన తుఫాన్‌షెల్టర్ నిర్మించాలని కోరారు. సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి, డాక్టర్ చైతన్యకృష్ణ, వీఆర్‌ఓ బలరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నవీన్ పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

వెలిగండ్ల: మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుకుమార్ తెలిపారు. ఎంపీపీ రామన మహాలక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశానికి జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండలస్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

కందుకూరు డివిజన్

90102 24456

Office mail : sakshiongads@gmail.com

అపూర్వ కలయిక



25 ఏళ్ల నాటి పూర్వ విద్యార్థుల కలయిక

కనిగిరి రూరల్: పట్టణంలోని రామకృష్ణా విద్యా పీఠానికి చెందిన పదో తరగతి 1997–98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయిక బుధవారం ఉత్సాహంగా జరిగింది. పదో తరగతి బ్యాచ్ 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలు నిర్వహించారు.

కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి పూర్వ విద్యార్థులు అప్పటి గురువులను సన్మానించారు. అనంతరం హెచ్‌ఎం ఏ లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

వైభవంగా కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట



ఉత్సవమూర్తులకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పామూరు: మండలంలోని చిలంకూరులో నూతనంగా నిర్మించిన కోదండరామస్వామి ఆలయంలో సీతా, రామ, లక్ష్మణ, హనుమంతుని మూలవిగ్రహ ప్రతిష్టా మహోత్సవం బుధవారం రుత్వికుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా రుత్వికులు సీతారామయ్య అవధాని, వితపు కుమారస్వామి ఆధ్వర్యంలో వేదమంత్రాలతో స్వామి విగ్రహమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం ప్రతిష్టగాంచారు. అనంతరం స్వామివార్ల ఉత్సవ మూర్తులను ఆలయప్రదక్షిణం చేయించి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపంపై శాంతి కల్యాణం నిర్వహించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. రాత్రికి గ్రామోత్సవం, గురువారం వసంతోత్సవంతో ప్రతిష్టా పూర్తి కానుంది.

బాల్య వివాహాలు అరికట్టాలి



మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పార్వతి

హనుమంతునిపాడు: గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తల పై ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం పార్వతి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు బాల్యవివాహాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో బాలికకు 18 ఏళ్లు నిండకుండా వివాహాలు చేస్తున్నారన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల భవిష్యత్‌లో ఎదురయ్యే నష్టాలను, వచ్చే వ్యాధుల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారిపై శాఖపరమైన చర్యలుంటాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను కార్యకర్తలు సక్రమంగా సమయపాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అందించాలన్నారు. చిన్నారులకు నాణ్యమైన ఆంగ్ల బోధన విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ షేక్ గౌస్‌నీషాబేగం, కార్యకర్తలు వై.రాధమ్మ, సరస్వతి, లలితమ్మ పాల్గొన్నారు.

పొగతాగడం ఆరోగ్యానికి హానికరం



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ, వైద్యసిబ్బంది

పామూరు: పొగతాగడం ఆరోగ్యానికి హానికరమని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, డాక్టర్ హరిబాబు అన్నారు. మండలంలోని బొట్లగూడూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో బొట్లగూడూరుతో పాటు మండల కేంద్రమైన పామూరులో బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా బొట్లగూడూరుతో పాటు పామూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నుంచి ప్రధానవీధుల్లో పొగాకు వాడకం వల్ల వచ్చే అనర్థాలపై నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొగతాగడం ద్వారా క్యాన్సర్ వ్యాధికి గురయ్యే అవకాశముందన్నారు. పొగతాగడం మానుకుని ఆయుష్ష పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, సీహెచ్‌ఓ మురళి, రత్నకుమార్, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణమూర్తి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ధూమపానం మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తుందని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్య శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని మంద్రు రమేష్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ సయ్యద్ అబ్దుల్ కలాం పొగ తాగడం వల్ల కలిగే నష్టాలను, అనారోగ్య సమస్యల గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్లు స్రవంతి, నజ్మా, హిరతా మౌనిక, ప్రతాప్, రంగస్వామి, సూపర్ వైజర్ బాబురావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

92 మందికి నేత్ర పరీక్షలు



కంటి పరీక్షలను ప్రారంభిస్తున్న వైద్యాధికారి రాజ్యలక్ష్మి

పీసీపల్లి: వైఎస్సార్ కంటి వెలుగు కింద 92 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి ఎస్ రాజ్యలక్ష్మి తెలిపారు. స్థానిక పెదచెర్లోపల్లి ప్రభుత్వ వైద్యశాల పరిధిలో గుంటూరు శంకరనేత్రాల ఆధ్వర్యంలో బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 92 మందికి వైద్యపరీక్షలు చేసి 62 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. ఇందులో 52 మందిని వెంటనే ప్రత్యేక వాహనం ద్వారా గుంటూరు శంకర నేత్రాలయాకు తరలించారు. మిగిలిన వారిని జూన్ 2న పంపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయించుకోవచ్చన్నారు. పీఎంఓఓ ఏ నరసింహారావు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మ తల్లి విగ్రహాలు



నూతనంగా నిర్మించిన ఆలయం

టంగుటూరు: మండలంలోని కొణిజేడు గ్రామంలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి, బాలినేని బాలకృష్ణారెడ్డి, గ్రామస్తుల సహకారంలో నిర్మించిన నూతన ఆలయంలో వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు హోమాలు, విశేష పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

వాచ్‌మెన్ నియామకంపై విచారణ



విచారిస్తున్న డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వరరావు

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాత్రి పూట కాపలదారుని నియాకంపై డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వరరావు బుధవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యా కమిటీ వైఎస్ చైర్మన్ మురహరి నరసయ్య పాఠశాల రాత్రి కాపలాదారుని నియామకం పాఠశాల కమిటీ సభ్యులను పిలవకుండా ఏకపక్షంగా కె. కొండలరావును ఎంపిక చేశారని స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణకు ఆదేశించగా బుధవారం ఇరు పక్షాలను పిలిచి విచారించారు. విచారణ నివేదికను జిల్లా విద్యా శాఖాధికారికి అందజేస్తామన్నారు. విచారణలో ఎంఈఓ జి.పెద్దిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవీ సురేష్‌బాబు, విద్యా కమిటీ చైర్మన్ ఎలిక తిరుపతయ్య పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం: ఒంగోలు
37-1-407/12, 2వ లైను, భాగ్యనగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

[illegible] 17.06.2023 [illegible]

ఇ-వేలం తేది & సమయం: 17.06.2023, ఉ॥ 11.30 గం.లకు

[illegible] 10% [illegible] నెం. 209277434, ఐఎఫ్ఎస్‌సి కోడ్: CNRB0013644 [illegible] 16.06.2023, సా 4.00 [illegible]

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏవైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

[illegible] 110.3/9 [illegible] 3693 [illegible]

రిజర్వు ధర: రూ. 48,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 4,85,000/-

[illegible] www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" [illegible] ఫోన్ నెం: 01256 09823.

[illegible] https://www.bankeauctions.com [illegible] మొబైల్: 9948182222.

తేది: 30.05.2023, ప్రదేశం: ఒంగోలు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్